ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -278 పేజీలు - 08 వెల - 06/- గురువారం 9 జనవరి 2025

# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా

- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

విశాఖపట్నంజనవరి 08, రిపబ్లిక్ న్యూస్:- ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు

మిగతా 2లో







## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం... కేంద్రం కొత్త పథకం



**మార్చి నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం**

**ప్రమాదం జరిగిన ఏడు రోజుల వరకు వైద్యం**

**వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ**

జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:- రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ.1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. మిగతాది 2లో...

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

**డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు**

**గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం**

**రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం**

**ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి**

**ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ**



2లో



## బలమైన భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం

**మోడీ కారణంగా 2లక్షల కోట్ల అభివృద్ధి పనులు**

**విశాఖ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు..

- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం
- ఇంటర్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వం
- ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని వెల్లడి
- సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామన్న ప్రభుత్వం

అమరావతి, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:- ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. మిగతాది 2లో...

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి.. కానీ జడ్జిల జీతాలకు ఉండవా?



2లో

**రాష్ట్ర ప్రభుత్వాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం**

**ఢిల్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న హామీలను ప్రస్తావించిన కోర్టు**

**జడ్జిల జీతాలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు**

# నంద్యాలలో మున్సిపల్ కమిషనర్ పై దాడి

**పెట్రోల్ బంకు అనుమతి స్థలానికి పన్ను వేయాలంటూ**

**నాగి వెంకటేశ్వర్లు దౌర్జన్యం**

**కారు అడ్డగించి దుర్భాషలాడుతూ కమిషనర్ పై దాడి**

**పెన్ డౌన్ చేసి నిరసన వ్యక్తం చేసిన నంద్యాల మున్సిపల్ సిబ్బంది**

**భవనాసి వాసు ,నాగి వెంకటేశ్వర్లు ఇద్దరిపై కేసు నమోదు**

8లో



# ఆరు నెలలకే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

అమరావతి, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:– చంద్రముఖిని నిద్రలేపడమేనని.. పులినోట్లో తలకాయపెట్టడమేనన్నారు.. చంద్రబాబుకూ, జగన్‌కూ మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు.. కూటమి నాయకులు ఏ ఇంటికీ వెళ్లలేరని, వారికీ ఆ ధైర్యంకూడా లేదన్నారు.. మరోవైపు బాదుడే బాదుడు కనిపిస్తోందన్నారు.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందన్నారు.. తాను కూడా జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యనటకు వస్తానని.. ప్రతి వారం మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిచేస్తానన్నారు.. ఇక, కార్యకర్తల విషయంలో ఇంతవరకూ ఒకలా చూశాం.. ఇకపై మరోలా చూస్తాం అంటూ వైఎస్ జగన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. మనంకూడా కొంత నేర్చుకోవాల్సి ఉంది.. జెండా మోసిన ప్రతి కార్యకర్తకూ భరోసాగా ఉంటాం అని హామీ ఇచ్చారు.. అన్యాయానికి గురైన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం.. మీపై అన్యాయాలు చేసిన వారి పేర్లు గుర్తుపెట్టుకోండి.. వారిని చట్టంముందు కచ్చితంగా నిలబెడతామని హెచ్చరించారు.. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు.. అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారు.. కచ్చితంగా కార్యకర్తలకు అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు వైఎస్ జగన్.. మనం ప్రతి మూడునెలలకూ విద్యాదీవెన కింద చెల్లించాం.. కానీ, ఇప్పుడు విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ.3900 కోట్లు పెండింగ్‌లో పెట్టారు.. ఆరోగ్యశ్రీకింద వేయి ప్రొసీజర్లను 3300 వరకూ పెంచి గొప్పగా అమలు చేశాం.. 8 నెలల కాలంలోనే 3వేల కోట్లు ఆరోగ్యశ్రీకి బకాయిపెట్టారని మండిపడ్డారు.. ఇంటివద్దకే డోర్‌డెలివరీ పరిపాలన నుంచి తిరిగి టీడీపీ నాయకుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.. మనం ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది.. నాయకులంతా యాక్టివ్‌గా ఉండాల్సిన సమయం వచ్చేసిందని సూచించారు వైసీపీ అధినేత వైఎస్ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

# ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలుఉండవు..

(మొదటి పేజి తరువాయి)

సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025–26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు.సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం...

(మొదటి పేజి తరువాయి)

అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు.రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) ఈ స్కీమ్‌ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ–డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్‌హెచ్ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధానించిన ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు.ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్‌లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి.. కానీ జడ్జిల జీతాలకు ఉండవా?: సుప్రీంకోర్టు

న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత పథకాలకు మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఉచితాలకు డబ్బులు ఉంటాయి కానీ జడ్జిల జీతాల చెల్లింపునకు మాత్రం ఉండవా?" అని నిలదీసింది. దేశంలోని న్యాయమూర్తులకు చాలీచాలని జీతాలు, పదవీ విరమణ అనంతరం అందుతున్న అరకొర ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ్జిలు బీఆర్ గవాయ్, ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.ఇటీవలి జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రకటించిన 'లడ్కీ బెహన్' పథకం, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ ప్రకటించిన 'మహిళా సమ్మాన్ యోజన', కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్థిక హామీలను ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. "జడ్జిలకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ఆర్థిక పరిమితులను సూచిస్తుంటాయి. అయితే, ఎన్నికల సమయంలో మాత్రం 'లడ్కీ బెహన్' వంటి ఉచితాలు ప్రకటిస్తుంటారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు రూ.2,100 లేదా రూ.2,500 చెల్లిస్తామంటూ ఆర్థిక వాగ్దానాలు చేయడం మనం చూశాం" అని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# 'భారత్ పోల్' పోర్టల్‌ను ప్రారంభించిన అమిత్ షా ..

## విదేశాలకు పారిపోయే నేరస్తులకు బిగ్ షాక్




జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:–

దేశంలో పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడి, ఇక్కడి దర్యాప్తు సంస్థలకు చిక్కకుండా ఇతర దేశాలకు పరారై అక్కడ ఎంజాయ్ చేస్తున్న వారి ఆటలు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భాగంగా భారత్‌పోల్ పోర్టల్‌ను ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పోర్టల్‌ను మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. విదేశాలకు చెక్కేసిన నేరస్తులను దర్యాప్తు సంస్థలు భారత్ తిరిగి తీసుకువచ్చేందుకు 'భారత్‌పోల్' విభాగం దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తును వేగవంతం చేసేందుకు 'భారత్‌పోల్' ను తీసుకొచ్చామని అమిత్ షా తెలిపారు. ఇప్పటి వరకు ఇంటర్‌పోల్‌తో భారత్ తరపున సీబీఐ మాత్రమే సమన్వయం చేసుకునేదని, ఇకపై భారత్‌పోల్ పోర్టల్ ద్వారా దేశానికి చెందిన ప్రతి దర్యాప్తు సంస్థ, అన్ని రాష్ట్రాల పోలీసులు నేరుగా ఇంటర్‌పోల్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకు గానూ మూడు నేర చట్టాలపై రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చే బాధ్యతను సీబీఐ తీసుకుంటుందని అమిత్ షా వెల్లడించారు. ఇకపై లెటర్లు, ఈమెయిల్స్, ఫ్యాక్సులు వంటి పాత తరహా కమ్యూనికేషన్ వ్యవస్థ స్థానాన్ని భారత్‌పోల్ పోర్టల్ భర్తీ చేస్తుంది. డిజిటల్ మాధ్యమంలో వేగంగా సమాచార బదిలీ జరుగుతుంది. సీబీఐ, ఇంటర్‌పోల్ మధ్య కమ్యూనికేషన్ గతం కంటే మెరుగవుతుంది.

# నేడు కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేయనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్

కర్నూలు, ప్రతినిధి జనవరి 08 : (రిపబ్లిక్ న్యూస్): ఈ నెల 9వ (నేడు) తేదిన కర్నూలు జిల్లా పర్యటనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రానున్నారు.. 9 వ తేదీన ఉ.11 గం.లకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గం.లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.ల నుండి మ.1:15 గం.ల వరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు, అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు. మ.2 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.2:15గం.లకు వసతి గృహం చేరుకుంటారు. మ.3:30గం.లకు గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి గెస్ట్ హౌస్ బి3 బ్లాక్ చేరుకుంటారు. మ.3:35గం.ల నుండి సా.4:05 గం.ల వరకు సంబంధిత అధికారులు ఉప ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను వివరిస్తారు. అనంతరం సా.4:05 గం.లకు బి3 బ్లాక్ నుండి అప్పర్ ఇంటెక్ వ్యూ పాయింట్ కు బయలుదేరి సా.4:20గం.లకు అక్కడికి చేరుకుంటారు. సా.4:25 గం.లకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సా.4:50గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. సా.4:55 గం.లకు కర్నూలు విమానాశ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.

# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా


(మొదటి పేజి తరువాయి)

ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు.'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోదీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని

ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోదీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

విశాఖపట్నం, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:– ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. దిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.



సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2.08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి సంఘటన తన జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..' విశాఖ రైల్వేజోన్ కల సాకారమైంది. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. ఏడు రైల్వే ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపనలు చేసుకున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోంది. పూడిమడక దగ్గర ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ.. ప్రజలకు దగ్గరైన వ్యక్తి మోదీ. మా కాంబినేషన్ ఎప్పటికీ ఉంటుంది. ప్రధానిగా మోదీ ఉంటారు. ప్రపంచం మెచ్చే నాయకుడు మోదీ. దేశం కోసం పనిచేసే నాయకుడు మోదీ' అని చెప్పారు.గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బలమైన భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం

విశాఖపట్నం,: ఏపీ ప్రజలు ఎన్‌డీఏను నమ్మారని అందుకే పట్టం కట్టారంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రైల్వే జోన్‌తో పాటూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విశాఖకు విచ్చేశారు. ఆయనకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలతో నింపితే అది పటిష్ట భారత్‌గా మారుతుందని, సదాశయంతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిస్తే.. అది స్వచ్ఛ భారత్ అవుతుందని తెలిపారు. సదుద్దేశం, సదాశయం ఉంటే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ప్రజలు ఏన్‌డీఏ ప్రభుత్వాన్ని నమ్మారని, అందుకే అండగా నిలబడ్డారని చెప్పారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ ఆశయమన్నారు. బలమైన భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని కొనియాడారు. మోదీ రాకతో ఏపీకి రూ.2.1 లక్షల



కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, అలాగే 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు మోదీ అంటూ కొనియాడారు. గత ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనతో ఏపీలో అంధకారం నెలకొందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దార్శనికులంటూ పవన్ కళ్యాణ్ కొనియాడారు.

# చిన్న వ్యాపారస్తులపై అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం తగదు -సిఐటియు










కర్నూలు. ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్) బుధవారం కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ బ్రిడ్జి కింద చిరు వ్యాపారులపై అధికార పార్టీ నాయకులు దౌర్జన్యంగా దాడి చేయడం తగదని సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబా, సిఐటియు నాయకులు ఏసు సుధాకరప్ప,చిన్న వ్యాపారస్తుల సంఘం నగర కార్యదర్శి మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తి పెట్రోల్ బంకు బ్రిడ్జి కింద గత కొన్ని సంవత్సరాలుగా పేదలు చిరు వ్యాపారం చేసుకుంటూ బతుకుతున్నారని తెలిపారు. ఈ మధ్యకాలంలో అధికార పార్టీకి చెందిన నాయకుడు టెండర్ వేసి దక్కించుకొని తనకు కేటాయించిన హద్దు వరకే కాకుండా టెండర్ వేశాడని ధీమాతో చిరు వ్యాపారులపై రోజు తనకు డబ్బులు కట్టాలని ఒత్తిడి తీసుకువస్తే వ్యాపారులు మేము ఎటువంటి డబ్బులు కట్టమని తేల్చి చెప్పడంతో బుధవారం అధికార పార్టీ నాయకుడు మున్సిపాలిటీ సహకారంతో చిరు వ్యాపారులపై దౌర్జన్యంగా దాడి చేసి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించి, వ్యాపారుల తోపుడుబండ్లను తొలగించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు వెంటనే అక్కడకు చేరుకొని వ్యాపారులకు మద్దతు తెలిపారు.విషయాన్ని సిఐటియు నాయకులు చిరు వ్యాపారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే గౌరుచరిత ఇంటికి వెళ్లగా ఆమె అందుబాటులో లేకపోవడంతో టిడిపి నాయకులు గౌరు వెంకటరెడ్డికి సమస్యను వివరించారు.ఆయన వెంటనే స్పందించి కర్నూల్ కార్పొరేషన్ కమిషనర్ కు విషయాన్ని తెలియజేసి సమస్యను త్వరగా పరిష్కరించామని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అక్బర్,లక్ష్మయ్య స్థానిక చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# 108 ను ప్రభుత్వమే నిర్వహించాలి




కర్నూలు. ప్రతినిధి జనవరి 8 ( రిపబ్లిక్ న్యూస్):
108 వ్యవస్థను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని 108 ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు స్థానిక కార్మిక కర్షక భవన్ నందు 108 ఎంప్లాయిస్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రాజేష్ రెడ్డి అధ్యక్షతన ఉమ్మడి కర్నూలు జిల్లా 108 ఉద్యోగుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు నరసింహ రాష్ట్ర కార్యదర్శి బి .నరసింహులు రాష్ట్ర ట్రెజరర్ శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 108 వ్యవస్థను మరింత ప్రతిష్ట పరచాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఆందోళనలు ఎస్మా ప్రయోగించాలని ప్రయత్నించిందని అయినప్పటికీ ఉద్యోగుల ఐక్యమత్యంతో అనేక డిమాండ్లను సాధించుకోవడం జరిగిందని అన్నారు.జీతం 4000 రూపాయలు సాధించుకోవడం జరిగిందని అలాగే భవిష్యత్తులో పిఆర్సి పెరిగినప్పుడల్లా కాంట్రాక్టు ఉద్యోగులకు జీతం పెరిగితే 108 ఉద్యోగులకు కూడా జీతం పెరిగే విధంగా అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని అన్నారు .రాబోవు కాలంలో ఉద్యోగులు ఐక్యమత్యంతో ఉండి మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు ఈ సమావేశంలో 108 ఉద్యోగుల సంఘం నాయకులు మహేష్ పార్థసారథి రాజశేఖర్ రెడ్డి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల సందర్భంగా బానకచర్ల ఏఐవైఎఫ్ నూతన శాఖ ఏర్పాటు

పాములపాడు జనవరి-8 (రిపబ్లిక్ న్యూస్):- ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి-6వ తేదీ నుండి 9వ తేదీ తేదీ వరకు జరుగు సందర్భంగా మండలంలోని, బానకచెర్ల గ్రామంలో ఏఐవైఎఫ్ నూతన శాఖ ఏర్పాటు చేసేందుకు కార్యక్రమాన్ని ఆత్మకూరు సిపిఐ కార్యదర్శి టి.ప్రతాప్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి నాగరాముడుపాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి- 6వ తేదీ నుంచి-9 వరకు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గ్రామ,మండల, నియోజకవర్గ జిల్లా మహాసభల నిర్వహణలో భాగంగా బా గ్రామ శాఖ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.




ఫిబ్రవరి- 6 నుంచి 9వ తేదీ వరకు శ్రీకాకుళం జిల్లాలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో నెలకొన్నటువంటి నిరుద్యోగ సమస్యలపైన,ఖాళీగా ఉన్నటువంటి అన్ని రంగాల్లో పోస్టులను భర్తీ అంశంపైన,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 5000 ఇవ్వాలనే అంశంపైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య,వైద్యం ఉపాధి అంశాలను ప్రధానం చేసి ఈ అంశాలపైన కూటమి ప్రభుత్వం దృష్టి సాధించాలని నాలుగు రోజులపాటు శ్రీకాకుళంలో జరగబోయేటువంటి ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో చర్చించి ప్రభుత్వంపై పోరాటం నిర్వహించి సాధించుకోవడానికి ఏఐవైఎఫ్ నాయకత్వం ఉద్యమాలకు సిద్ధం కావడానికి ఈ మహాసభలు దోహదపడతాయని ఈ మహాసభల్లో యువజనులు వేలాదిగా పాల్గొని, జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ఏఐవైఎఫ్ నూతన కమిటీ అధ్యక్షులుగా సుధాకర్, కార్యదర్శిగా సూర్యప్రకాష్, మరియు ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శులు బానకచర్ల గ్రామశాఖ సురేష్, రాజేష్, సిపిఐ నాయకలు ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి వెండి చేతి తొడుగులు బహూకరణ

## రూ 1.65 లక్షలు విలువగల ఒకటిన్నర కేజీ వెండి తొడుగులు

## కుటుంబ సమేతంగా ఆలయ అధికారులకు అందించిన ఎంపీపీ సంజీవరెడ్డి

బండి ఆత్మకూరు, జనవరి 8, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి భక్తులు వెండి తోడుగులను బహుకరించారు. గ్రామానికి చెందిన దేరెడ్డి పెద్ద సంజీవరెడ్డి, ఆయన సోదరుడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవ రెడ్డిలు నాలుగు వెండి తొడుగులను దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ అయినటువంటి స్థానిక ఆలయ ఈవో మోహన్ కు బుధవారం అందజేశారు. వారు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారిని దర్శించుకుని సుమారు ఒకటిన్నర కేజీ వెండితో లక్ష్మీదేవి అమ్మవారి నాలుగు చేతులకు అమర్చే విధంగా తయారు చేయించిన నాలుగు వెండి తొడుగులను వారు బహూకరించడం జరిగిందని ఈవో తెలిపారు. వీటి విలువ సుమారు 1.65 లక్షలుగా ఉండవచ్చునని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కార్తికేయ శర్మ పలువురు భక్తులు పాల్గొన్నారు.



దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మోహన్ కు వెండి తోడుగులు అందజేస్తున్న ఎంపీపీ సంజీవరెడ్డి దంపతులు

### ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

# మెగా ఈవెంట్ నిర్వహించిన ఆర్జీఎం యాజమాన్యం

నంద్యాల డిసెంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్) : ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత మిద్దె శాంతి రాముడు ఏర్పాటు చేసిన మెగా ఈవెంట్ లో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , మాజీ జెడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాలలో రాణించాలని వారు చదువుతున్న స్కూల్ కి మరియు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు అలాగే విద్యతోపాటు




క్రీడలు కూడా చాలా ముఖ్యమైనవని వాటిలో కూడా తమ ప్రతిభ చూపించాలని కోరారు . ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు స్కూల్ స్టాఫ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ... అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఆర్జీఎం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఎండి మిద్దె శివరాం , మిద్దె రఘురాం , ఆర్జీఎం ఇంటర్నేషనల్ స్కూల్ హెచ్ఎం , తదితరులు పాల్గొన్నారు

# రీ సర్వే పై అవగాహన సదస్సు





మహానంది. జనవరి8, (రిపబ్లిక్ న్యూస్ ):రీసర్వేపై అవగాహన సదస్సును మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో బుధవారం తహసిల్దార్ రమాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. తమ వ్యవసాయ భూములను రీ సర్వేలో సరిదిద్దుకోవాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే రీ సర్వేలో పరిష్కరిస్తామన్నారు. రైతులందరూ సంయుక్తంగా రీ సర్వే జరిగే కార్యక్రమంలో పాలుపంచుకొని సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి,ఆర్ ఐ సుబ్బారావు, మాజీ సర్పంచ్, టిడిపి నాయకుడు జనార్దన్ రెడ్డి, వీఆర్వో తో పాటు పలువురు సర్వేయర్లు పాల్గొన్నారు.

# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుఠ ఏకాదశి ఏర్పాట్లు

## పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం -మహాకుంభమేళాలలో తిరుమల నమూనా ఆలయం

తిరుమల,జనవరి8 (రిపబ్లిక్ న్యూస్) : తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజులపాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు. మహాకుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9 న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు




ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్ లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిచ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు. మూడు వేలమందితో వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

## ఆలయ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

మహానంది, జనవరి 8,( రిపబ్లిక్ న్యూస్): మహానంది దేవస్థానానికి సంబంధించిన ఇనాం భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహానంది ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు మహానందిలోని తహసీల్దార్ కార్యాలయంలో తమ్మడపల్లె గ్రామ పరిసరాల్లో ఉన్న అనకల, కుమ్మరి ఇనాం భూములకు సంబంధించి బుధవారం విచారణ చేపట్టారు. తహశీల్దార్ రమాదేవి, ఏఈఓ ఎరమల మధు, సిబ్బంది ఆధ్వర్యంలో విచారణ చేశారు. గ్రామ పరిధిలో ఉన్న మహానందీశ్వర దేవస్థానానికి చెందిన 303, 314 సర్వే నంబర్లలో ఉన్న దేవస్థానానికి చెందిన భూములకు పట్టదారు పాసుపుస్తకాలు పొందిన వైనంపై జిల్లా కలెక్టర్ రాజకుమారి దృష్టికి తీసుకెళ్లడంతో రెవెన్యూ అధికారులు సంబంధిత ఇనాం దారులకు నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా 314 సర్వే నంబర్ సంబంధించి పట్టదారు పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. 303 సర్వే నంబర్ సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారు అందుబాటులో లేనందున ఈనెల 17వ తేదీన హాజరుకావాలని ఇనాం దారులకు నోటీసులు జారీ చేశారు.



## డీఎస్సీ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్ పై


### మంత్రి నారా లోకేష్ స్పష్టమైన హామీ ఇవ్వాలి-డివైఎఫ్ఐ




కర్నూలు ప్రతినిధి జనవరి 0 8 (రిపబ్లిక్ న్యూస్):
కర్నూలు జిల్లాకు వస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదటి సంతకం పెట్టిన డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, ప్రతి సంవత్సరం జనవరి 1న ఇస్తామన్న జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో సమావేశమై డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ భాష, జిల్లా నాయకులు రంగప్ప, నగర నాయకులు మల్లేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వము నిరుద్యోగులను మోసం చేసింది కుటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగాలు ఇచ్చేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని, డీఎస్సీపై కూటమి ప్రభుత్వం మొదటి సంతకం చేసిందని జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇప్పటిదాకా విడుదల చేయలేదని ఆరోపించారు. కర్నూల్ కి వస్తున్న మంత్రి వెంటనే డిఎస్సి నోటిఫికేషన్ పైన, జాబ్ క్యాలెండర్ పైన నిరుద్యోగ భృతి పైన 20 లక్షల ఉద్యోగాల పైన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగ ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఆంధ్రప్రభ బ్యూరో అక్బర్ వాహనం ధ్వంశం

**గుర్తుతెలియని దుండగుల దాడి - కసి కొద్ది రాళ్లతో విధ్వంసం - వాహనం మీద ఎక్కి పైశాచిక ఆనందం..**





కర్నూల్ ప్రతినిధి జనవరి 0 8 రిపబ్లిక్ న్యూస్:
అనంతపురంలో గడిచిన 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసి, ప్రస్తుతం ఆంధ్రప్రభ బ్యూరో ఇన్చార్జిగా పనిచేస్తున్న అక్బర్ ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని దుండగులు దాడి చేసి ధ్వంసం చేశారు. అర్ధరాత్రి వరకు కాపుకాసి అందరూ నిద్రపోయే సమయంలో హీరో హెూండా ద్విచక్ర వాహనాన్ని పడేసి దాని మీద రాళ్లు వేసి పగలగొట్టారు. వాహనం మీద ఎక్కి నాట్యం చేస్తూ మరో వ్యక్తి సెల్ ఫోన్ ద్వారా వీడియో తీశాడు. గడిచిన రెండు రోజులుగా అనంతపురం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ వ్యవహారాలు, అధికార పార్టీ పేరుతో దందాలపై ఆంధ్రప్రభ లో కథనాలు వెలువడ్డాయి. వాస్తవాలను సమీక్షించుకొని నియోజకవర్గంలో పరిస్థితిని చక్కదిద్దుకోవల్సిన పోయి, జర్నలిస్టులు వార్తలు రాస్తే అంతు చూస్తామని రీతిలో హెచ్చరించే విధంగా వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ దుర్మార్గుల రాజ్యంలో జర్నలిస్ట్ ల ఐక్యత చాలా అవసరం...ఆలోచన చేయగలరు..

## వికలాంగులు సమానంగా దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలో ప్రోత్సహించాలి




కర్నూలు. ప్రతినిధి జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్):
వికలాంగులతో సమానంగా దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో ప్రోత్సహిస్తుందని స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ కర్నూలు వారు తెలిపారు. దివ్యాంగుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారా స్పోర్ట్స్ ను జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడం హర్షంచదగ్గ విషయమని స్టీఫెన్ హాకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప తెలిపారు. ఈక్రీడలకు సంబంధించి వికలాంగుల కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లప్ప మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కర్నూలు లోని అవుట్ డోర్ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి విభిన్న ప్రతిభావంతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని ఎల్లప్ప పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మొదటి బహుమతిగా 7 కోట్ల రూపాయలు,రెండో బహుమతి 5 కోట్లు, మూడో బహుమతి 3 కోట్ల నగదును రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని అందువల్ల దివ్యాంగులు ఈపోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎల్లప్ప, మద్దిలేటి, సురేష్ నాయుడు, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం ఈవోను మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్



శ్రీశైలం ప్రతినిధి జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్):
శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాస్ ను ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ కలవడం జరిగింది, ఈ సందర్భంగా ఈవోతో నాయి బ్రాహ్మణుల పలు సమస్యల పై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సుబ్బయ్య, రామచంద్రుడు, బాల ఉషేనయ్య, రామ్మోహన్, కిట్టు, అశోక్, ఈశ్వర్, బాలు పాల్గొనడం జరిగింది.

### 18 ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న నీళ్ల ట్యాంకు

# 50 లక్షల ప్రజాధనం వృధా

**స్మశానాన్ని తలపించేలా పరిసర ప్రాంతం - స్పందించని నగరపాలక సంస్థ**

**ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చి రోజు త్రాగు నీరు సరఫరా చేయాలని ప్రజల డిమాండ్**





కర్నూల్ ప్రతినిధి జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్):
కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలో బాలాజీ నగర్ లో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు పంచాయత్ రాజ్ శాఖ నీళ్ల ట్యాంకు నిర్మించి 18 ఏళ్లు గడుస్తున్నా.. అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని బాలాజీ నగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఎం మాణిక్య రెడ్డి, సహాయ కార్యదర్శి ఎస్ లతీఫ్ భాష, న్యాయవాది ఎం రవికుమార్ విమర్శించారు.పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆ ప్రాంతంలో ఈరోజు ఉదయం పర్యటించారు. ప్రాంతంలో రోజు విడిచి రోజు రోజు త్రాగు నీళ్లు వదులుతున్నారని, నీళ్ల ట్యాంకు కనెక్షన్ ఇచ్చి ప్రతిరోజు తాగునీరు సరఫరా చేయాలని పలు శాఖల అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులుడే బాలాజీ నగర్ కు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతూనే ఉందన్నారు. నీళ్ల ట్యాంకు పరిసర ప్రాంతం స్మశానాన్ని తలపించేలా తయారైందని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల దాదాపు రూ 50 లక్షల విలువైన నీళ్ల ట్యాంకు నిరుపయోగంగా ఉందన్నారు. బ్యాంకుకు కనెక్షన్ ఇచ్చి స్థానిక ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కరించి.. ప్రజాధనాన్ని కాపాడాలని నగరపాలక సంస్థ కమిషనర్ గారిని కోరారు. ఈ పర్యటనలో బాలాజీ నగర్ సొసైటీ కె మోహన్ రావు, సహాయ కార్యదర్శి మధు కుమార్, సలహాదారులు ఈ లింగారెడ్డి, ఎంపీ పుల్లయ్య, పి పి ఎస్ ఎస్ నాయకులు మహమ్మద్ యూ నుస్, సివి వర్మ, ఎస్ ఆర్ గౌడు, కె శీను తదితరులు పాల్గొన్నారు.

## జైలు లలో కుల ఆధారిత వివక్ష ఇతర రకములైన వివక్షలు జరుగుతున్నాయో లేదో గుర్తించడానికి తనిఖీ







కర్నూలు ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్):
కర్నూల్ పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా "జైలు లలో కుల ఆధారిత వివక్ష మరియు ఇతర రకములైన వివక్షలు జరుగుతున్నాయో లేదో గుర్తించడానికి తనిఖీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జైలు లలో కుల ఆధారిత వివక్ష గురించి ఖైదీలతో మాట్లాడడం జరిగినది, కులమత బేధాలు లేకుండా సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని, ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు సందర్శన లాయర్ వెంకటేశ్వర్లు,కేంద్ర కారాగారము సూపరిండెంట్ చంద్రశేఖర్ మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## పేదల సమస్యల పరిష్కారం కావాలంటే ఎర్రజెండ రాజ్యం రావాలి – ఏ. ప్రతాప్ రెడ్డి





కర్నూల్ ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్):
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యలో గత ఎనిమిది రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షల కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఏ ప్రతాపరెడ్డి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శేషాద్రి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . కార్యక్రమానికి సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన ఏ ప్రతాపరెడ్డి శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో పాలకుల విధానాలు పూర్తిగా పేదలకు వ్యతిరేకంగా ఉన్నాయని పాలకుల మెడలు వంచి మన సమస్యలు పరిష్కరించుకోవాలని లేదంటే పాలకులనే మార్చాలని సందర్భంగా పిలుపునిచ్చారు దేశంలో రాష్ట్రంలో పాలిస్తున్న వారు ఏనాడు గాని పేద మధ్య తరగతి ప్రజల సమస్యల గురించి అటు పార్లమెంటులో గాని ఇటు అసెంబ్లీలో గాని ఏనాడు చర్చించలేదు మాటలకు మాత్రం నోరు తెరిస్తే పేదవారి గురించి మాట్లాడుతారు ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అప్పనంగా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ఉపాధి రంగాలన్నిటిని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 12సార్లు కరెంటు చార్జీలు పెంచారని చంద్రబాబు నాయుడు బాదుడే బాదుడు అని పేరు పెట్టి రాష్ట్రమంతా ఎన్నికల ప్రచారం సందర్భంగా పెద్ద పెద్ద మైకులు కట్టుకొని ప్రచారం చేశాడు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలల లోపే ట్రూ యాప్ చార్జీల పేరుతో ఇంధనం సర్దుబాటు చార్జీల పేరుతో రెండు పర్యాయాలు పేద మధ్య తరగతి ప్రజల పైన 17200 కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు పెంచి పేదల నడ్డి విరిసినటువంటి రాష్ట్ర పాలకుల విధానాల పైన కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటానికి జన విజ్ఞాన వేదిక సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మీ సమస్యలు పరిష్కారం కావాలని పేదోడికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ఆ స్థలంలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఇసుక సిమెంటు స్టీలు రాష్ట్ర ప్రభుత్వమే ఫ్రీగా సప్లై చేయాలని గత రెండు మూడు సంవత్సరాలుగా పేదల గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ప్రాంతాలలో వారికి పట్టాలు ఇచ్చి ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కర్నూల్ నగరంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అండర్ డ్రైనేజీ కాలవలు గద్వాల్ సమ్మర్ స్టోరీ ట్యాంకు సమస్యలను తక్షణమే స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రతాప రెడ్డి గారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి సహాయ కార్యదర్శులు మహేష్ శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు బీసన్న ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా నగర కార్యదర్శులు శ్రావణి భారతి నాగేశమ్మ సులోచనమ్మ మునెమ్మఏ ఐ వైఫ్ నగర అధ్యక్షులు నాగరాజు ప్రజానాట్యమండలి నాయకులు మాణిక్యం రాత్రి శీను కర్ణాకర్ శివ రాముడు శాఖ కార్యదర్శిలు సత్యం బాబయ్య మహిళలు దీక్షలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# జోహరాపురం నుండి వెంకయ్యపల్లె వరకు రోడ్డు వెయ్యాలి

## : సిపిఎం డిమాండ్





కర్నూల్ ప్రతినిధి జనవరి 0 8 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నగరంలోని 19 వ వార్డు జోహారాపురం నుండి వెంకయ్య పల్లి వరకు రోడ్డు వేయాలని సిపిఎం నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రామాంజనేయులు ఎస్ఎండి షరీఫ్ అబ్దుల్ దేశాయ్ రామకృష్ణాలుడిమాండ్ చేశారులికాలేజీలకు, హాస్పటల్లకు వెళ్లేవారికి, రాకపోకలకు చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని , ఈ రోడ్డు గుంతలతో చెదిరిపోయి అతుకుల గోతుకుల మయం అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో రోడ్డు పరిస్థితి స్పష్టంగా ఉన్నదని వివరించారు. ఈ రోడ్డు దుస్థితి ఈ రకంగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఇతర వాహనదారులు అనేక సార్లు క్రిందపడి కాలు, చేతులు విరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయని ప్రజలకు జరుగుతున్న ఈ ఆ సౌకర్యానికి నగరపాలక సంస్థ మరియు ఆర్ అండ్ బి శాఖ వారు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే జో హారాపురం నుండి వెంకయ్య పల్లె వరకు రోడ్డు



వేయడానికి రెండు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని రోడ్డును త్వరగా పూర్తి చేయాలని అలా పూర్తి చేయకపోతే సిపిఎం పార్టీగా ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# కాటసాని రాంగోపాల్ రెడ్డి తప్పుడు ప్రచారం మానుకోవాలి

## : తెదేపా నేత రామాంజనేయులు.



కల్లూరు: ప్రతినిధి జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్): పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు మండలం కే. మార్కాపురం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ కి సంబంధించి మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని తెలుగు దేశం పార్టీకల్లూరు మండలం కన్వీనర్ నాయకులు డీ. రామాంజనేయులు కర్నూలు లో అన్నారు. కర్నూలు తెదేపా జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కె. మార్కాపురం లో రేషన్ పంపిణీ సరిగా జరగడం లేదని కాటసాని రాంభూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం సరికాదని రామాంజనేయులు తెలిపారు. రేషన్ డీలర్ పర్ల మహానంది పార్టీలకు అతీతంగా రేషన్ పంపిణీ చేస్తున్న తప్పుడు ఆరోపనలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉన్నారని ఇలాంటి ఆరోపనలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు వచ్చి తమ గ్రామంలో విచారణ చేపట్టగా రేషన్ పంపిణీ సక్రమంగా జరిగిందని నివేదిక ఇచ్చారన్నారు. ఫింక్షన్ పంపిణీ కూడా ప్రతి నెల ఒకటో తేదీ మార్కాపురం గ్రామంలో అందరి ఇండ్ల వద్దకే వెళ్లి ఇస్తున్నామని వైసీపీ నాయకుల ఇంటికి సైతం వెళ్తున్నోమని ఆయన ఫోటోలు చూపించారు. తమ గ్రామంపై మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.

# పలు ప్రాంతాల్లో కమిషనర్ విస్తృత పర్యటన





కర్నూలు ప్రతినిధి జనవరి 08-(రిపబ్లిక్ న్యూస్): నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు విస్తృతంగా పర్యటించారు. బళ్ళారి చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న బస్ షెల్టర్, ఇందిరాగాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు రహదారి, వెంకటరమణ కాలనీ, అశోక్ నగర్, రాజీవ్ నగర్ ప్రాంతాల్లో పలు సమస్య ప్రదేశాలను కమిషనర్ పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, కార్పొరేటర్ మునెమ్మ, డిఈఈ గంగాధర్, బిల్డింగ్స్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# తేనె కన్నా తియ్యనైన మన తెలుగు భాష

## : డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు(అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత)

### 12వ ద్వైవార్షిక ప్రపంచ తెలుగు మహాసభలలో తెలుగు భాష గొప్పతనం గురించి చాటి చెప్పిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు.

**పాములపాడు జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్):-** హైదరాబాదులో, ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ ద్వైవార్షిక సదస్సులో పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %డ% అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు పాల్గొని, తెలుగు భాష గొప్పతనం గురించి చాటి చెప్పారు. ఈ సందర్భముగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %డ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు మాట్లాడుతూ జనవరి- 3,4,5 వ తేదీలలో హైదరాబాదులోని, నోవోటేల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినిమా యాక్టర్లు జయప్రద, జయసుధ, మురళీమోహన్,



సాయికుమార్, తదితర ప్రముఖులు పాల్గొనడం జరిగిందని అన్నారు. "దేశభాషలందు తెలుగు లెస్స" అని ఆరోజు మహాకవి గురజాడ అప్పారావు అన్నారని, భాష ఏదైనా అది తల్లితో సమానమని మనం తల్లిని ఎంత గౌరవిస్తామో మన భాషను కూడా అంతే గౌరవించాలన్నారు. తెలుగు అనేది ద్రావిడ భాషల కుటుంబానికి చెందిన భాష అన్నారు. అమ్మ ప్రేమ తెలుగు- ఆత్మీయత తెలుగు అనుబంధం తెలుగు- ఇది లేదంటే లేదు మనకు వెలుగు అన్నారు. తెలుగు భాష మాట్లాడినప్పుడు మన శరీరంలో 72 వేల న్యూటన్ల అల్టివేట్ అవుతాయన్నారు. ఈ ప్రపంచంలో ఉన్న అన్ని భాషలలో కన్నా, ఇదే ఎక్కువ అని సైన్స్ నిర్ధారించిందన్నారు. భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు భాష నాలుగో స్థానంలో ఉందన్నారు. తెలుగు భాషకు మనమంతా వారసులమని దానిని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనపైనే ఉందని, మన మాతృ భాషను మనం ప్రేమించకపోతే ఇంకెవరు ప్రేమిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరి ఉన్నతికి తెలుగు వెలుగే కారణమని, దేశ విదేశాల్లో గొప్ప పదవుల్లో, ఉన్నత స్థాయిలో ఉన్న వారంతా మాతృభాష తెలుగు చదువుకున్న వారే అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ జి.వివేక్ వెంకటస్వామి, ప్రపంచ తెలుగు సమాఖ్య నిర్వాహకులు, తదితర ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల, రాష్ట్ర,కేంద్ర మంత్రులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులుగా కే. సురేష్ కుమార్




కర్నూలు ప్రతినిధి జనవరి 0 8 (రిపబ్లిక్ న్యూస్): కాకినాడలో జరిగిన యుటిఎఫ్ రాష్ట్ర 17వ విద్యా వైజ్ఞానిక మహాసభల్లో కర్నూలు జిల్లాకు చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే సురేష్ కుమార్ ఐక్య ఉపాధ్యాయపత్రిక ప్రధాన సంపాదకులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రభాకర వర్మ ప్రకటించినట్లు జిల్లా నాయకులు తెలిపారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగానూ , ఐక్య ఉపాధ్యాయ పత్రిక చీఫ్ ఎడిటర్ గాను కే సురేష్ కుమార్ కొనసాగన్నారు. అలాగే యూటిఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా బాధ్యతల్లో ఉన్న యుఆర్‌పి రవికుమార్ ను యూటీఎఫ్ రాష్ట్ర కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ లో జిల్లా నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం పట్ల హర్షం ప్రకటిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటీ ఉపాధ్యక్షులు జి. హేమంత్ కుమార్, సీనియర్ నాయకులు ఎస్ఎం జయరాజు, యెహొషువాలు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులందరికీ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, బకాయిలను తక్షణమే విడుదల చేయాలి


## -డి.ఎస్.ఎఫ్ డిమాండ్






ఆదోని : ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్) విద్యార్థులకు హామీ ఇచ్చి మాట తప్పుతున్న కూటమి ప్రభుత్వంప్రతి విద్యార్థికి తల్లివందనం ఇస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం ఇచ్చి గెలిచిన తర్వాత ఇంతవరకు ఇవ్వలేదు..రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేము అధికారంలోకి వస్తే, పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, 3,580 కోట్ల రూపాయల బకాయిలను మరియు ప్రతి బిడ్డకు 15వేల రూపాయలు తల్లివందనం పేరుతో ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చే ఎనిమిది నెలల గడుస్తా ఉన్న హామీని గాలి వదిలేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ముందు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేకంగా ఉంది విద్యావ్యవస్థను సర్వనాశనం చేస్తుంది. పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళనివ్వకుండగా ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ పెట్టడం జరుగుతుంది. విద్యార్థులు కళాశాలలో సర్టిఫికెట్లు తీసుకోవాలంటే ఫీజులు కడితే గాని సర్టిఫికెట్లు ఇవన్నీ పరిస్థితి ఏర్పడింది.... రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము లేని విడలా విద్యార్థులంతా ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మాట్లాడడం జరిగింది ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు రాజ్ కుమార్ చరణ్ విక్రమ్ కిరణ్ రవితేజ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేడియంలో నిబంధనలకు విరుద్ధంగా కంటైనర్ ఏర్పాటు



**కర్నూల్ ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో నిబంధనల కు విరిద్దంగా ఇక్కడి క్రీడల ఇంఛార్జి అధికారి నడవడి విమర్శలకు చవిచూసిన వైనం వెలుగు లోకి వొచ్చింది జిల్లా క్రీడా ఇంఛార్జి అధికారి జిల్లా కలెక్టర్ ను తప్పు దోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వక్తి కంటైనర్ స్టేడియంలో తాను లేకుండా రాత్రీ కి రాత్రి ఎర్పాటు చేసుకోనుందకు అనుమతి ఇచ్చాడు, వివరాల్లోకి వెళితే, కర్నూల్ స్టేడియం లో పలు క్రీడా సంఘాలు ఉన్నాయి,ఎవరికి రూములు లేవు ఏ క్రీడా సంఘానికి కానీ , పిఇటి సంఘాలకు, రూములు ఇవ్వకూడదు అని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ నిబంధనలు ఉన్నాయి, గతంలో పిఈటి సంఘం, ఒలింపిక్ సంఘం ఇరువురు కలసి కలెక్టర్ కు వినతి ఇచ్చారు , స్టేడియం ప్రధాన ద్వారం కుడి ఎడమ వైపున తాము బిల్డింగ్లి నిర్మించుకునేందుకు ఆనుమతి కోరారు, అప్పటి కలెక్టర్ వికాస్ రాజ్ ను ఆనాటి రాజకీయ ఒత్తిడి, ఒక జిల్లా ఎంపీ ప్రోద్బలం వలన అనుమతి ఇచ్చారు, కొందరు క్రీడా సంఘం నేతలు కలెక్టర్ కు వివారంచగా వినకపోవడం తో సదరు క్రీడా సంఘం నాయకులు కోర్ట్ నుండి స్టే ఆర్డర్ తెచ్చారు, అప్పటి కలెక్టర్ , జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ని పి యి టి సంఘం నేతలను కలిపి పార్టీ గా చేర్చారు కోర్ట్ లో కేసు వేశారు, అనంతరం కలెక్టర్ వికాస్ రాజ్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ యం డి గా బదిలీ అయ్యారు, ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి 23 జిల్లాలో స్టేడియంలలో ఎక్కడ నిర్మాణ లు జరగరాదు అని ఏ క్రీడా సంఘం కి రూములు ఇవ్వకూడదు అని నిబంధనలు పంపారు , అవన్నీ తుంగలో తొక్కి ఇంఛార్జి క్రీడల అధికారి, కలెక్టర్ కు వివరించకుండా , అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది, సదరు క్రీడా సంఘా జిల్లా మంత్రి పేరును వాడుకొని కలెక్టర్ ను తప్పు దోవ పట్టించినట్టు సమాచారం, ఈ తతంగం సదరు జిల్లా మంత్రి కి తెలియదు ఇది ఎలా ఉండగా అప్పటి సట్కూరు సీఈఓ రమణ క్రీడా సంఘాల రూములు పలు ఇబందులు , రాజకీయ ఒత్తిడి ఎదుర్కొంటు కాళీ చేయించారు, ప్రస్తుతం సదరు క్రీడా సంఘం స్టేడియంలో రూములు అడిగితే ఎవరు అని, కంటైనర్ డ్రామా కు తార తీశారు కలెక్టర్ ను వినీతి ఇచ్చారు , దీనిపై వివరణ కోరగా క్రీడల ఇంసీజర్జ్ తప్పుడు వివరాలు ఎవడంతో అర్ధరాత్రి కంటైనర్ స్టేడియంలో వెలిసింది, పలు క్రీడా సంఘాలు తమకు కంటైనర్ ఏర్పాటు కొరకు అనుమతులు కోరనున్నారు సమాచారం, కంటైనర్ పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, దీనిపై షాప్ నిర్ణయం తీసుకోనుంది,

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**పరిష్కరించిన అర్జీలను పూర్తి స్థాయిలో ఆడిట్ చేయాలి**

**పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయాలి**

**అన్ని గ్రామపంచాయతీ ల్లో పనులు కల్పించాలి**

**జనవరి 10, 11, 12 వ తేదీల్లో గోకులం ల ప్రారంభం - ఇళ్ళ నిర్మాణాల్లో ప్రోగ్రెస్ బాగుంది**

**ఫిబ్రవరి ఒకటవ తేదీ లోపు ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, ప్రతినిధి జనవరి 08:-(రిపబ్లిక్ న్యూస్) రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు..

బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హౌసింగ్,రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్, పంచాయతీ రాజ్ సీసీ రోడ్లు, ఉపాధి హామీ, ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే తదితర అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల్లో ఇంకా 67 శాతం అర్జీలను పరిష్కరించాల్సి ఉందని, కృష్ణగిరి, మద్దికెర, కర్నూల్, సి.బెళగల్, మంత్రాలయం, పెద్ద కడబూరు మండలాల్లో ఇంకా 75 శాతం అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని,త్వరితగతిన పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లో 30 శాతం పరిష్కారం అయ్యాయని, పత్తికొండ, కర్నూలు రెవెన్యూ డివిజన్ లలో తక్కువ సంఖ్యలో పరిష్కారం అయ్యాయని, పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..రీ సర్వే కి సంబంధించి నిర్వహించిన గ్రామ సభల్లో 18 వేల 601 అర్జీలకు గాను 8 వేల అర్జీలు పరిష్కరించారని, ఇంకా 10 వేల అర్జీలు పెండింగ్లో ఉన్న 10 వేల అర్జీలను గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ తహసీల్దార్ లను ఆదేశించారు...వచ్చిన అర్జీలను కేటగిరీ వారీగా విభజించుకొని నియమ నిబంధనల ప్రకారం వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత తహసీల్దార్ లను ఆదేశించారు.. కృష్ణగిరి, దేవనకొ%శీ%డ, మద్దికెర మండలాల్లో




వెరిఫికేషన్ ప్రక్రియ ఎక్కువగా పెండింగ్ లో ఉందని, ఎందుకు జాప్యం అవుతోందని కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ లను ప్రశ్నించారు.. దేవనకొండ తహసిల్దార్, మద్దికెర తహసిల్దార్ లు వి. సి కి హాజరు కాకపోవడంతో వారు రేపు కలెక్టరేట్ కు రావాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓ ను ఆదేశించారు..రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు తహసీల్దార్లు ఇచ్చిన ఎండార్స్మెంట్ లు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆర్డీఓ, డిఆర్ఓ స్థాయిలో పూర్తి స్థాయిలో ఆడిట్ జరగాలని కలెక్టర్ ఆదేశించారు..ఇప్పటివరకు 13 శాతం మాత్రమే ఆడిట్ చేశారని, డిస్పోజల్, ఆడిట్ రెండూ వంద శాతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు అన్ని అర్జీలను ఆడిట్ చేసినట్లు ప్రతి వారం తనకు సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ డిఆర్వో ను ఆదేశించారు.అలాగే పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను కొంతమంది అధికారులు ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయడం లేదని, పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అన్ని గ్రామపంచాయతీ ల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు.. గోనెగండ్ల మండలంలో, మంత్రాలయం మండలంలోని వగరూరు గ్రామంలో వలసలు వెళుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల గురించి కలెక్టర్ ఆరా తీశారు.. అక్కడ పనులు కల్పించలేదా అని అధికారులను ప్రశ్నించారు.. మంత్రాలయం మండలంలో ఈ రోజు లేబర్ రిపోర్ట్1503 కాగా, వగరూరులో 143 మందికి పనులు కల్పించడం జరిగిందని, గోనెగండ్ల మండలంలో 2249 మంది ఈ రోజు లేబర్ రిపోర్ట్ చేశారని ఆయా మండలాల ఎంపీడీవోలు పేర్కొన్నారు. నిన్న కూడా పనులు కల్పించడం జరిగిందని, సగటున 292 రూపాయలు వేతనం అందించడం జరుగుతోందని అధికారులు తెలిపారు...కలెక్టర్ స్పందిస్తూ అధికారులు గ్రామాలకు వెళ్లి సమావేశాలు నిర్వహించి పనులు కల్పిస్తున్నాం అని చెప్పి, వలసలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పత్రికల్లో వచ్చిన వార్తలను రిజాయిండర్లు కూడా ఇవ్వాలని కలెక్టర్ ఎంపిడిఓ లను అందించారు. తుగ్గలి మండలంలో నిర్దేశించిన లక్ష్యానికి గాను 102 శాతం పనులు కల్పించారని, అలాగే వెల్దుర్తి, ఆదోని మండలాల్లో కూడా మంచి పురోగతి సాధించారని కలెక్టర్ ఆయా మండలాల అధికారులను అభినందించారు ..అన్ని పంచాయతీల్లోనూ కచ్చితంగా పనులు జరగాలని, ఏ ఒక్క పంచాయతీలో కూడా పనులు లేకుండా ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ కావాలంటే శాంక్షన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.. ఈ మూడు నెలలు మరింత ఎక్కువగా కూలీలకు పనులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనవరి 10వ తేదీన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురంలో గోకులంలను ప్రారంభించనున్నారని, జిల్లాలో కూడా 10,11,12 తేదీల్లో గోకులం ప్రారంభోత్సవాలను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 370 గోకులంలకు గాను ఇప్పటివరకు 268 గోకులంలు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న గోకులాలను కూడా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ డ్వామా పీడిని ఆదేశించారు..

పంచాయతీరాజ్ అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించి పల్లె పండుగలో సాంక్షన్ చేసిన 830 పనులకు గాను ఇప్పటివరకు 764 పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను అభినందించారు..

హౌసింగ్ కి సంబంధించి పురోగతి బాగుందని, గత వారంలో రాష్ట్రంలో 18వ స్థానంలో ఉన్న జిల్లా ఈ వారం 69 శాతంతో 13 వ స్థానంలో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. ఈ వారంలో 426 ఇళ్ల నిర్మాణాలకు లక్ష్యాలు కేటాయిస్తే 340 ఇళ్లు నిర్మించారని, ఈ వారం హౌసింగ్ లో పురోగతి బాగుందని కలెక్టర్ తెలిపారు..ఆప్షన్3 కింద కూడా ఇళ్ళ నిర్మాణం వేగంగా సాగుతోందని, ఇదే స్ఫూర్తితో పని చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో లక్ష ఇళ్లను ప్రారంభించనున్నారని, లక్ష ఇళ్ల నిర్మాణాలలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన 4 వేల 422 ఇళ్ల లక్ష్యానికి గాను, పెండింగ్ లో ఉన్న ఇళ్లను జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు..

జిఎస్డబ్ల్యూఎస్ కి సంబంధించి మిస్సింగ్ సిటిజన్ హౌస్ హోల్డ్ మ్యాపింగ్, అంగన్వాడి కేంద్రాలలో ఉండే 0 నుండి 6 ఏళ్ల పిల్లల వరకు ఆధార్, తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు.

ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే ను ఫిబ్రవరి 1వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు.... మున్సిపల్ కమిషనర్ లతో కో ఆర్డినేట్ చేసుకొని ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే లో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. అదే విధంగా ఐపిఓ లను కూడా మండలాలకు కేటాయించి ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు...

తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచడం లో 97 శాతం, క్లోరినేషన్ చేసే ప్రక్రియలో 87 శాతం సాధించారని, ఈ అంశాలపై నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... అదే విధంగా నాట్ స్టార్టెడ్ నుండి స్టార్టెడ్ లోకి వచ్చేందుకు, రూఫ్ లెవెల్, పిల్లర్ లెవెల్ లో ఉన్న వాటిని పూర్తి చేసేందుకు గాను టైమ్ లైన్ లను నిర్దేశించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు...

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు జిల్లా క్రీడాకారిణి




కర్నూల్ ప్రతినిధి జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్) : జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కర్నూలు జిల్లా క్రీడాకారిణి వెంకటేశ్వరిఎంపికయ్యారు.ఈ నెల 5వ తేదీన జరిగిన క్రాస్ కంట్రీ మహిళా విభాగంలో 10కిలోమీటర్లలో కాంస్య పథకం సాధించింది.దీంతో బుధవారం ఔట్ డోర్ స్టేడియంలో జిల్లా స్పోర్ట్స్ కార్యాలయంలో క్రీడాకారిని వెంకటేశ్వరిని అభినందించారు.ఈ కార్యక్రమానికి న్యాయవాది జి.శ్రీధర్రెడ్డి క్రీడాకారిణి వెంకటేశ్వరిని ఘనంగా సత్కరించారు.జాతీయ స్థాయిలో కూడా ఆంధ్రప్రదేశ్ కు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ కోచ్ జి.కాశీ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు మండలంలో వైద్య ఆరోగ్యశాఖ సామాజిక పెన్షన్లు తనిఖీ చేసిన నంద్యాల జిల్లా వైద్య బృందం

**పాములపాడు జనవరి 8 (రిపబ్లిక్ న్యూస్):-**



నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలో జిల్లా కలెక్టర్-జి.రాజకుమారి గణియా, డి ఎం హెచ్ ఓ-వెంకటరమణ ల ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని సామాజిక పెన్షన్లను తనిఖీ చేయడానికి నంద్యాల జిల్లా వైద్య బృందం మరియు మండల వైద్య అధికారి గులాబ్ షా ల ఆధ్వర్యంలో తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్నీ గ్రామాలలో ఉన్నటువంటి మంచానికే పరిమితమైన వివిధ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ అమౌంట్ నిజంగా తీసుకున్నారా లేదా అని వైద్య బృందం సివిల్ సర్జన్ డాక్టర్-నాగార్జున రెడ్డి, డాక్టర్- పవన్ కుమార్, పిహెచ్సి వైద్యాధికారిణి-గులాబ్ షా అడిగి తెలుసుకుని, పెన్షన్ రికార్డులు తనిఖీ చేయడం జరిగింది. అంతా మంచానికే పరిమితమైన పేషెంట్స్ కాబట్టి ఈ పెన్షన్ అందరికి వర్తిస్తుందని డాక్టర్ ల బృందం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పంచాయతీ సెక్రటరీ లు- కృష్ణ ప్రియా, ప్రేమ్ కుమార్, గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు సాయి ప్రసన్న, రఫీ, ఏఎన్ఎంలు చెలిమిల్ల గ్రామ సచివాలయం ఏఎన్ఎం-వేల్పుల.శ్వేత, కృష్ణ వేణి, మూర్తుజాబీ,రవణమ్మ, ఎంఎల్ హెచ్ పీ- ప్రియాంక, అన్నీ గ్రామాల ఆశా వర్కర్స్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శునకాలకు పకడ్బందీగా శస్త్ర చికిత్సలు నిర్వహించాలి

**- భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు అంజలి గోపాలన్**

**-గార్గేపురం డంప్‌యార్డులో సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రం పరిశీలన**





కర్నూలు, ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్): వీధి కుక్కల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు అంజలి గోపాలన్, నగరపాలక అధికారులకు సూచించారు. శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రం నిర్వహణకు సంబంధించి అనుమతుల కోసం నగరపాలక, భారత జంతు సంక్షేమ మండలికి ధరకాస్తు చేసుకుంది. అందులో భాగంగా భారత జంతు సంక్షేమ మండలి సభ్యురాలు బుధవారం కర్నూలు నగరానికి వచ్చారు. నగర శివారు గార్గేపురం డంప్‌యార్డులోని శునకాల సంతాన నిరోధక శస్త్ర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. గార్గేపురం డంప్‌యార్డుకు చేరుకున్న ఆమెకు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆమె కేంద్రంలో ఉన్న శస్త్ర చికిత్స గదులు, శునకాల బోను, తదితర సౌకర్యాలను పరిశీలించారు. పలు యంత్రాల చిత్రాలను స్వయం తానే చరవాణిలో తీసుకున్నారు. నగరంలో శస్త్ర చికిత్సలు జరిగిన, ఇంకా జరగాల్సిన శునకాల సంఖ్య, కేంద్రంలో శునకాలకు అందించే ఆహారం, శస్త్ర చికిత్సలు నిర్వహించే పద్దతులు, వంటి వివరాలపై అంజలి గోపాలన్ ఆరా తీశారు. నగర శివారున విశాలమైన ఆహ్లాదకరమైన ప్రదేశంలో కేంద్రం ఏర్పాటు చేయడంపై ఆమె అధికారులను ప్రశంసించారు. శునకాలకు సంతాన నియంత్రణ క్షేత్ర చికిత్సలను పునః ప్రారంభించేందుకు, నవోదయ సొసైటీకి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు అంజలి గోపాలన్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద నివారణకు త్వరలోనే సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను తిరిగి ప్రారంభిస్తామన్నారు. తొలుత ప్రతిరోజు సామర్థ్యం ఉన్న 20 శునకాలకు శస్త్ర చికిత్సలను నిర్వహిస్తామని, మరో 12 శునకాలకు శస్త్ర చికిత్సలకు సంబంధించిన కేంద్ర నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. నగరంలో ఇప్పటికే 10,054 శునకాలకు శస్త్ర చికిత్సలు జరిగాయని, ఇంకా 4 వేలకు పైగా శునకాలకు శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉందన్నారు. ఒక్కొక్క శునకానికి శస్త్ర చికిత్స నిర్వహించేందుకు నగరపాలక రూ.1500 లు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం అంజలి గోపాలన్, అధికారులతో కలిసి కేంద్రం బయట మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఆరోగ్యధికారి డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, వెటర్నరీ డాక్టర్ మల్లన్న, ఏఈ వైష్ణవి, నవోదయ సొసైటీ అధ్యక్షుడు గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కోసిగి గ్రామ దేవరలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు





కర్నూలు ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్):కర్నూలు జిల్లా కోసిగి మండలంలోని కోసిగి గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ దేవత మారెమ్మ దేవరలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి తో కలిసి ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. గ్రామ టిడిపి శ్రేణుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎం.పి , ఇంచార్జి కి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.. శాలువాలు ,పూలమాలలతో సన్మానించారు.. అనంతరం ఎం.పి నాగరాజు మారెమ్మ అమ్మవారి దేవాలయం చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోసిగి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు , గ్రామస్థులు పాల్గొన్నారు..

## ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల నోటిఫికేషన్ వాయిదా.




కర్నూలు ప్రతినిధి జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్): జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి 06.01.2025 వ తేదీన తెలుగు దిన పత్రికలో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకోరకు ప్రచురించిన నోటిఫికేషన్ వాయిదావేస్తూ తిరిగీ నోటిఫికేషన్ 09.01.2025 తేదీన ప్రచురించబడునని తెలియచేయడమైనది. కావున పోస్టులకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు 16.01.2025 వ తేదీన ఉదయం 10.00 గంటలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కర్నూలు వారి కార్యాలయం నందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు హాజరు కావలసినదిగా తెలియచేయడమైనది.



# చీరకట్టులో అందాల రాక్షసి

'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న లావణ్య, తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడంలో సక్సెస్ అయ్యారు. ఇక తాజాగా తన ట్రెడిషనల్ లుక్‌తో మళ్లీ సోషల్ మీడియాలో హీటెక్కించిన విధానం వైరల్ అవుతోంది.పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో ఆమె అందం అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ లుక్‌లో సింప్లిసిటీకి గ్లామర్ జోడించి తనదైన స్టైల్‌ను చూపించారు. లావణ్య త్రిపాఠి తన డ్రెస్సింగ్ చాయిస్‌తో ఎల్లప్పుడూ ప్రత్యేకమై నిలుస్తారు, ఈ సారి కూడా అదే ప్రూవ్ అయ్యింది. మెకప్ చాలా సాఫ్ట్‌గా ఉండగా, ఆమె సొగసైన జడ ధరించిన చెవిపోగులు, హుందాతనానికి తార్కాణంగా నిలిచాయి. అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ తగ్గడం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో లావణ్య తరచుగా తన అందాలను మెరిపిస్తూ, ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తుంటారు. ఇటీవలనే ఆమె మెగా ఫ్యామిలీ కోడలిగా మారి కొత్త జీవితంలో అడుగు పెట్టారు. ప్రొఫెషనల్ లైఫ్‌ను, పర్సనల్ లైఫ్‌ను సమన్వయం చేస్తూ కెరీర్‌లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నారు. ఆమె గత చిత్రాల విషయానికి వస్తే, 'మిస్టర్,' 'సోగ్గాడే చిన్ని నాయన,' 'భలే భలే మగాడివోయ్' వంటి బ్లాక్ బస్టర్స్ ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చాయి. ప్రస్తుతం 'సతీ లీలావతి' అనే ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఆమెకు మరింత గుర్తింపు తీసుకొస్తుందని సినీ వర్గాలు ఆశిస్తున్నాయి. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకున్న లావణ్య, పలు భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ట్రెడిషనల్ లుక్‌తో అలా మెరిసిపోయిన ఈ ఫోటోలు, మరోసారి ఆమె తన అందాన్ని ఎలా ప్రదర్శించాలో చూపిస్తున్నాయి. 'సతీ లీలావతి'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించే పనిలో ఉన్న లావణ్య త్రిపాఠి, ఫ్యాన్స్‌ను మరింతగా ఆకట్టుకుంటారనే ఆశాభావం ఉంది. చూడాలి మరి అమ్మడు ఎంతవరకు సక్సెస్




# కేజీఎఫ్ తరువాత మరోసారి వైల్డ్ లుక్‌లో యష్

'కేజీఎఫ్, కేజీఎఫ్-2 చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను కూడా ఆకట్టుకున్న కన్నడ కథానాయకుడు యష్. 'కేజీఎఫ్'లో ఆయన మాస్ లుక్‌కు, మాస్ అవతార్‌కు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కేజీఎఫ్-2 తరువాత మరో సినిమా అంగీకరించడానికి చాలా సమయం తీసుకున్నారు యష్. తాజాగా ఆయన నటిస్తున్న చిత్రం 'టాక్సిక్'. పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తున్నారు. కాగా నేడు జనవరి 8న హీరో యష్ బర్త్‌డే సందర్భంగా ఈ చిత్రం నుంచి ఆయన లుక్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్ నుంచి బర్త్‌డే పీక్ అంటూ యష్ బర్త్‌డే ట్రీట్‌ను వదిలారు నిర్మాతలు.

గ్లింప్స్ చూస్తుంటే బోల్డ్ కంటెంట్‌తో హాట్‌గా ఉంది. చిత్రం ప్రేక్షకుల అంచనాలకు మించి ఉండబోతుందని, కొత్తదనం కోసం తపించే యష్ ఈ చిత్రంలో ఎంతో డిఫరెంట్‌గా, మోర్ మాసివ్‌గా కనిపించబోతున్నాడని అంటోంది చిత్ర యూనిట్. భారీ ఖర్చుతో, ప్రముఖ తారాగణంతో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రంలో ప్రేక్షకులు ఎన్నో షాకింగ్ అంశాలను చూస్తారని, వారికి సరికొత్త అనుభూతిని పంచే చిత్రంగా ఇది ఉండబోతుందని దర్శకురాలు గీతు మోహన్‌దాస్ చెబుతున్నారు

# మహిళ చనిపోయిన విషయం తెలిసి ఎంతో బాధపడ్డ :నిహారిక



'పుష్ప2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమె కుమారుడు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సినీనటి నిహారిక తొలిసారి స్పందించారు. ఇలాంటి ఘటనలుఎవరి ప్రమేయం లేకుండానే జరిగిపోతుంటాయని నిహారిక చెప్పారు. మహిళ చనిపోయిన విషయం తెలిసి ఎంతో బాధపడ్డానని అన్నారు. అందరి మద్దతుతో అల్లు అర్జున్ ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడని చెప్పారు. తన తాజా చిత్రం 'మద్రాస్ కారన్' ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తన వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలకు సంబంధించి కుటుంబ సభ్యుల సూచనలు, సలహాలు తీసుకుంటుంటానని నిహారిక చెప్పారు. కథల ఎంపికలో గందరగోళానికి గురైనప్పుడు అన్న వరుణ్ తేజ్ ను సంప్రదిస్తానని తెలిపారు. రామ్ చరణ్ అన్నతో ఎంతో సరదాగా ఉంటానని చెప్పారు. లుక్స్ విషయంలో అల్లు అర్జున్ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి సినిమాకు ఆయన స్టైల్ మారుస్తుంటారని చెప్పారు. మరోవైపు నిహారిక హీరోయిన్ గా నటించిన 'మద్రాస్ కారన్' సినిమా ఈ నెల 10న విడుదల కానుంది.

# మినిస్టర్ నారా లోకేష్ గెస్ట్‌గా డాకు మహారాజ్ ఈవెంట్..!





నందమూరి బాలకృష్ణ బాబీ కాంబో లో వస్తున్న డాకు మహారాజ్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ అవుతుంది. సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమా భారీ బడ్జెట్ తో నిర్మించారు. థమన్ సంగీతం అందించిన ఈ మూవీలో ప్రగ్యా జైశ్వాల్, శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతెలా హీరోయిన్స్ గా నటించారు. సినిమా నుంచి ఇప్పటివరకు రిలీజ్ అయిన ప్రోమోస్ అన్ని అదిరిపోయాయి డాకు మహారాజ్ కోసం ఈమధ్యనే డల్లాస్ లో ఒక స్పెషల్ ఈవెంట్ నిర్వహించారు. అక్కడ ఉన్న నందమూరి ఫ్యాన్స్ అందరు ఈ ఈవెంట్ లో సూపర్ ఎంజాయ్ చేశారు. ఇక ఇప్పుడు మన దగ్గర ప్రీ రిలీజ్ ఈవెంట్ వెన్యూ ఇంకా టైమ్ ఫిక్స్ చేశారు. ఈసారి డాకు మహారాజ్ ఈవెంట్ రాయలసీమ లో చేస్తున్నారు. బాలకృష్ణ సినిమాలకు అక్కడ సూపర్ క్రేజ్ ఉంటుంది.. బాలయ్య చేసే యాక్షన్ సినిమాలకు అక్కడ ఒక రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. అందుకే ఈసారి అనంతపురం లో డాకు మహారాజ్ ఈవెంట్ ని ప్లాన్ చేశారు. జనవరి 9 సాయంత్రం 5 గంటలకు అనంతపురం శ్రీ నగర్ కాలనీ లో ఈ ఈవెంట్ జరగనుంది. ఈ ఈవెంట్ కి ఛీఫ్ గెస్ట్ గా నారా వారసుడు బాలకృష్ణ అల్లుడు ఆంధ్రప్రదేశ్ మినిస్టర్ నారా లోకేష్ అటెండ్ అవుతున్నారు.. దీనికి సంబందించిన అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. బాలయ్య సినిమా ఈవెంట్ కి మినిస్టర్ లోకేష్ గెస్ట్ గా రావడం సంథింగ్ స్పెషల్ అని చెప్పొచ్చు. ఈ వేదిక మీద మామ బాలకృష్ణ గురించి మినిస్టర్ అల్లుడు నారా లోకేష్ ఏం మాట్లాడుతారన్నది ఆసక్తి కరంగా మారింది. డాకు మహారాజ్ టీమ్ మాత్రం ఈ ఈవెంట్ ని చాలా స్పెషల్ గా ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు ఫ్యాన్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవెంట్ లో అటు బాలయ్య ఇటు లోకేష్ మామ అల్లుళ్ల హంగామాతో నందమూరి ఫ్యాన్స్ కి పండుగే అని చెప్పొచ్చు. బాలయ్య కెరీర్ లోనే హయ్యెస్ట్ బిజినెస్ చేసిన డాకు మహారాజ్ మీద భారీ హొప్స్ ఉన్నాయి. మరి సినిమా ఏం చేస్తుంది అన్నది చూడాలి.ఫ్యాన్స్ మాత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్ డాకు మహారాజే అని ఫిక్స్ అయ్యారు



సోషల్ మీడియా వేదికగా తనను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ సినీ నటి హనీరోజ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు ఎర్నాకులం పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు. ఒక వ్యక్తి తనను ఉద్దేశపూర్వకంగా డబుల్ మీనింగ్ కామెంట్స్ చేస్తూ అవమానిస్తున్నాడని హనీరోజ్ తెలిపింది. అతను ఓ బిజినెస్ మేన్ (బాబీ చెమ్మనూరు) అని చెప్పింది. గతంలో కొన్ని కార్యక్రమాలకు తనను ఆహ్వానించాడని... అయితే ఇతర కారణాల వల్ల తాను వెళ్లలేదని... దీంతో తనపై ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపింది. తాను హాజరయ్యే ప్రతి ఈవెంట్ కు రావడం... వీలు కుదిరినప్పుడు కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం చేస్తున్నాడని చెప్పింది. అసభ్యకరంగా చేసే కామెంట్లను తాను సహించలేనని... అందుకే తాను పోలీసులను ఆశ్రయించానని తెలిపింది. మరోవైపు, హనీరోజ్ ఫిర్యాదు మేరకు బాబీ చెమ్మనూరును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా హనీరోజ్ స్పందిస్తూ... తనకు ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ విషయాన్ని తాను ఇప్పటికే సీఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లానని... నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తనకు మాట ఇచ్చారని వెల్లడించింది.

# హీరోయిన్ హనీరోజ్ పై లైంగిక వేధింపులు.. వ్యాపారవేత్త అరెస్ట్

# హీరో విశాల్ ఆరోగ్యంపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన సినీ నటి ఖుష్బూ



తమిళ స్టార్ హీరో విశాల్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'మదగదరాజ' సినిమా ఈవెంట్ లో ఆయన వణుకుతూ కనిపించారు. దీంతో, ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆయన జ్వరంతో బాధపడుతున్నారని టీమ్ చెప్పినప్పటికీ... ఆయన ఆరోగ్యం గురించి అభిమానులు వాకబు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో విశాల్ ఆరోగ్యం గురించి సీనియర్ నటి ఖుష్బూ క్లారిటీ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... విశాల్ ఢిల్లీలో ఉన్నప్పుడే ఆయనకు జ్వరం వచ్చిందని తెలిపారు. 'మదగదరాజ' సినిమా 11 ఏళ్ల తర్వాత రిలీజ్ అవుతోందని... అందుకే అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఈవెంట్ కు వచ్చారని వెల్లడించారు. 103 డిగ్రీల జ్వరంతో విశాల్ వణికిపోయాడని ఖుష్బూ తెలిపారు. ఇంత జ్వరంతో ఎందుకు వచ్చావని తాను అడిగితే... 11 ఏళ్ల తర్వాత ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోందని, అందుకే కచ్చితంగా రావాలనుకున్నానని చెప్పాడని వెల్లడించారు. ఈవెంట్ పూర్తికాగానే విశాల్ ను ఆసుపత్రికి తీసుకెళ్లామని... ఆయన ఇప్పుడు కోలుకుంటున్నాడని తెలిపారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ సినిమా కోసం విశాల్ ఎంతో కష్టపడ్డాడని కితాబునిచ్చారు. విశాల్, తాను కలిసి పని చేయలేదని... కానీ ఇద్దరం ఎంతో ఆత్మీయంగా ఉంటామని ఖుష్బూ తెలిపారు. తొలిసారి తామిద్దరం ఒక పార్టీలో కలిశామని... ఆ తర్వాత ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని చెప్పారు. విశాల్ చాలా టాలెంటెడ్ ఆర్టిస్ట్ అని... ఆయన నటించిన కొన్ని సినిమాలు తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మిగతా హీరోలను తాను 'మీరు' అని సంబోధిస్తానని... కానీ విశాల్ తో మాత్రం సరదాగా మాట్లాడతానని చెప్పారు. విశాల్ హీరోగా, వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్లుగా 'మదగదరాజ' సినిమా తెరకెక్కింది. ఈ సినిమాకు ఖుష్బూ భర్త సుందర్ దర్శకత్వం వహించారు. 11 ఏళ్ల తర్వాత ఈ నెల 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.



# నంద్యాలలో మున్సిపల్ కమిషనర్ పై దాడి

**పెట్రోల్ బంకు అనుమతి స్థలానికి పన్ను వేయాలంటూ**

**నాగి వెంకటేశ్వర్లు దౌర్జన్యం**

**కారు అడ్డగించి దుర్భాషలాడుతూ కమిషనర్ పై దాడి**

**పెన్ డౌన్ చేసి నిరసన వ్యక్తం చేసిన నంద్యాల మున్సిపల్ సిబ్బంది**

**భవనాసి వాసు ,నాగి వెంకటేశ్వర్లు ఇద్దరిపై కేసు నమోదు**





నిందితుడు నాగి వెంకటేశ్వర్లు

**నంద్యాల డిసెంబర్ 8( రిపబ్లిక్ న్యూస్) :**

పట్టణంలో ఉదయం శ్రీనిధి టిఫిన్ సెంటర్ వద్ద నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పై దాడి సంచలనం సృష్టించింది వివరాల్లోకి వెళితే పట్టణంలోని పెట్రోల్ బంకు వద్ద రాకపోకలకు అడ్డుగా ఉన్న డివైడర్ను తీసివేయాలని, పద్మావతి నగర్ లోని స్థలం కు పన్నువేయాలని నాగి వెంకటేశ్వర్లు కమిషనర్ నిరంజన్ రెడ్డిని కారు ఆపి దుర్భాషలాడుతూ కారులో నుండి కమిషనర్ను చొక్కా పట్టుకొని కిందికి గుంజడానికి ప్రయత్నించాడు. దీంతో అప్రవంతమైన అటెండర్ సుబ్బరాయుడు డ్రైవర్ సందీప్ లు వెంకటేశ్వర్లు పట్టుకొని వారించారు. అయినా వెంకటేశ్వర్లు దుర్భసలాడుతూ కమిషనర్ను బెదిరించినట్లు వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో దాడిపై ఫిర్యాదు చేశాడు. భవనాసి జూనియర్స్ అధినేత భవనాసి వాసు నాగి వెంకటేశ్వర్లపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

**పెన్ డౌన్ చేసి మున్సిపల్ సిబ్బంది నిరసన**

గత 100 సంవత్సరాల నంద్యాల మున్సిపల్ చరిత్రలో కమీషనర్ పై మొదటిసారి జరగడం దుర్మార్గమని కార్మిక సంఘాల నాయకులు భాస్కరాచారి అన్నారు. కమిషనర్ పై దాడిని నిరసిస్తూ అన్ని సంఘాల కార్మికులు సిబ్బంది పెన్ డౌన్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుల పై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎం ఈ గురప్ప యాదవ్ మాట్లాడుతూ వ్యక్తిపై భౌతిక దాడులు పాల్పడడం సరికాదని ఇలాంటి సంఘటనలతో అధికారులలో మానసిక ధైర్యం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలోడిఇ లునాగభూషణ్ రెడ్డి రసూల్ పవన్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్ లు అబ్దుల్ రావూఫ్ బాబావలి(శశాంక్ మనోహర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ లు ఎస్ అబిదా బేగం ఆంజనేయులు శబరిష్ శిల్ప వెంకటేశ్వర గౌడ్జిలాని భాష వేణుజూనియర్ అసిస్టెంట్ లుయుగంధర్ దేవరాజ్ రాజేష్ రేణుక నిరీక్షణ రంగస్వామి ఇందిరమ్మ సురేష్,మిగతా కింద స్థాయి సిబ్బంది అందరూఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అయినా వాటర్ వర్క్స్ యూనియన్ నాయకులు కృష్ణయ్య భాస్కరాచారి రామకృష్ణ మరియు మిగతా సిబ్బంది , పారిశుద్ధ్య కార్మికులు రంజిత్ ఓబులేసు మిగతా సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం బి. బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడుపట్టణంలోని స్థానిక సంజీవనగర్ గేటు శ్రీనిధి హోటల్ దగ్గర ఉదయం నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పై కాంట్రాక్టర్ దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బేడ బుడగ జంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గ రాముడు అన్నారు ఈ సందర్భంగా స్థానిక వైయస్సార్ నగర్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ మంగళవారం నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని ఎవరైతే ఈ పనిని చేశారో వారు బేషరతు గా మున్సిపల్ కమిషనర్ కి క్షమాపణ చెప్పాలని అన్నారు . పోలీస్ అధికారులు కూడా ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని , ఇలా జరిగినప్పుడు వెంటనే స్పందించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే నాగేంద్ర , హిమాం హుస్సేన్ , దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

**అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయండి**

**బ్యాంకర్లను సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






నంద్యాల ప్రతినిధి, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:-
జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బీసీల స్వయం సమృద్ధి రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేంద్ర గౌడ్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ సుందర రాము తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, ఈ బీసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో 2156 మంది బీసీలకు 45.84 కోట్ల రూపాయలను వివిధ పథకాల కింద రుణాలను అందించాలన్నారు. అలాగే ఈబీసీ వర్గాల 73 యూనిట్లకు 1.27 కోట్లు , కమ్మ కార్పొరేషన్ క్రింద 15 యూనిట్లకు 26 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ కింద 45 యూనిట్లకు 78 లక్షలు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్లకు 45 లక్షలు, బ్రాహ్మిన్ కార్పొరేషన్ కింద్ 10 యూనిట్లకు 17 లక్షల మేర స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటన్నింటినీ పరిశీలించి అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఖచ్చితమైన లబ్ధిదారులకే మంజూరు చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బీసీ వర్గాల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్లో ఈనెల16వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచాలన్నారు. లక్ష్యానికి మించి దరఖాస్తులు వస్తే స్క్రూటినీ చేసి అర్హత గల వ్యక్తులకే రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహాశివరాత్రి, ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా పాదయాత్ర ద్వారా శ్రీశైలం వెళ్లే భక్తుల దారుల్లో గిరిజనులు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు. గత సంవత్సరం 30 యూనిట్లకు రుణాలు ఇచ్చారని ఈ విడత మరింత ఎక్కువ మందికి రుణాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని బ్యాంకర్లను సూచించారు.



# అంగన్వాడీ టీచర్ పై దాడి చేసిన శివ కుమార్ను అరెస్ట్ చేయండి

**సీఐటీయూ పాణ్యం మండలం కార్యదర్శి భాస్కర్,డిమాండ్**



పాణ్యం జనవరి 08,ప్రజా రిపబ్లిక్ న్యూస్ : మండలం లోని తమ్మరాజు పల్లె గ్రామం లో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి పై దాడి చాలా బాధాకరం దాడి చేసిన శివకుమార్ను వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేసి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా కఠినంగా శిక్షించాలని ప్రజల మధ్య ఇలాంటి వ్యక్తి తిరగడం చాలా ప్రమాదం,అని పాణ్యం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ల యూనియన్ నాయకులు వెంకటమ్మ,మా బున్నీసా,భారతి అనసూయ, హుస్సేన్ బి రాజేశ్వరి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు




అమరావతి, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:-పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.

# ఇంటర్ విద్యలో సమూల మార్పులు... సలహాలు, సూచనలకు ఆహ్వానం పలికిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, జనవరి 08, రిపబ్లిక్ న్యూస్:-
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యలో సమగ్రమైన మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విద్యార్థుల అభివృద్ధిని, భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థకు కొత్త రూపు ఇవ్వాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో...
తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా రంగ నిపుణుల నుంచి అభిప్రాయ సేకరణ జరిపి, ఈ సమాచారం ఆధారంగా కొన్ని కీలక ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పాఠ్య ప్రణాళిక మరియు పాఠ్య పుస్తకాల పునర్విమర్శ: ప్రస్తుత ప్రపంచంలో జరుగుతున్న త్వరితగతి మార్పుల నేపథ్యంలో, పాఠ్య ప్రణాళికను నవీకరించడం అత్యంత అవసరం. కొత్త పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు తాజా సమాచారం మరియు నైపుణ్యాలను అందిస్తాయి.
కొత్త సబ్జెక్ట్ కాంబినేషన్లు: విద్యార్థులకు వారి ఆసక్తులకు అనుగుణంగా సబ్జెక్టులను ఎంచుకునే స్వేచ్ఛను ఇవ్వడం మంచి నిర్ణయం. ఇది వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది.పరీక్ష మార్కుల నమూనాలో మార్పులు: రొటీన్ అభ్యాసాన్ని తగ్గించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం మంచి విషయం.
ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర బోర్డు పరీక్షలను తొలగించడం: విద్యార్థులపై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి ఇది మంచి నిర్ణయం.
ఇంటర్మీడియట్ విద్యా సంస్కరణలు రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఏపీ ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఈ సంస్కరణలు విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దడానికి తోడ్పడతాయని, అయితే, ఈ సంస్కరణలు విజయవంతం కావాలంటే, అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరం అని రాష్ట్ర విద్యాశాఖ భావిస్తోంది. ఈ క్రమంలో తాజా ప్రతిపాదనలపై సలహాలు, సూచనలు, అభిప్రాయాలను ఆహ్వానిస్తోంది.
ఈ సంస్కరణల గురించి మీ అభిప్రాయాలను biere-forms@gmail.com కు పంపవచ్చు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com